ప్రజాశక్తి

మంగళవారం 27 డిసెంబర్ 2022

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

నెరవేరిన కల

- భీమబోయినపాలెంలో 630 పడకల ఆసుపత్రి
- వైద్య, నర్సింగ్ కళాశాలలు
- 150 మందికి వైద్య విద్య ప్రవేశాలు
- 29న భవన నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన

ఆసుపత్రిలో విభాగాల వారీ పడకలు

జనరల్ మెడిసిన్	130 పడకలు
జనరల్ సర్జరీ	130 పడకలు
చిన్నపిల్లల వార్డు	75 పడకలు
ఆర్థోపెడిక్స్	75 పడకలు
గైనకాలజీ	100 పడకలు
ఇఎన్‌టి	20 పడకలు
కంటిశస్త్ర విభాగం	20 పడకలు
టిబి	20 పడకలు
చర్మవ్యాధుల విభాగం	10 పడకలు
మానసిక వైద్యవిభాగం	20 పడకలు
అత్యవసర విభాగం	30 పడకలు

వీటితో పాటు అత్యవసర విభాగం, డయోగ్నోస్టిక్స్, ఒపి వైద్యవిభాగ గదులు, రెండు మెటర్నిటీ ఆపరేషన్ థియేటర్లు, మూడు ఎల్‌డిఆర్ గదులు, మేజర్ ఆపరేషన్ థియేటర్లు ఎనిమిది, ఎన్‌ఐసియు-16, ఎస్‌ఐసియు-16, ఎంఐసియు 16, గైనిక్ ఐసియు-ఐదు, హెచ్‌డియు ఐదు, పిఐసియు ఐదు, ఎంఎన్‌సియు -14, ఆర్‌ఐసియు(ఐసోలేషన్ ఐసియు)-ఐదు, బర్న్ వార్డులో ఐదు, ఐసిసియు-6, డయాలసిస్-18 ఏర్పాటుచేయనున్నారు. క్రమంగా ఐదేళ్ల వైద్య విద్యార్థులకు సరిపడా హాస్టళ్ల నిర్మించనున్నారు.

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం నియోజకవర్గ పరిధి, మాకవరపాలెం మండలంలోని భీమబోయినపాలెంలో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేయనున్నారు. 52.15 ఎకరాల విస్తీర్ణంలో రూ.500 కోట్లతో అత్యాధునికంగా కళాశాల, ఆసుపత్రిని ప్రభుత్వం నిర్మించనుంది. 630 పడకల సామర్థ్యంగల ఆసుపత్రి, 150 మెడికల్ సీట్లు కల్గిన వైద్య కళాశాలను 30 నెలల్లో పూర్తిచేయాలన్న యోచనలో ఉంది. గతంలో అనకాపల్లిలో ఈ ఆసుపత్రి నిర్మాణ టెండర్ దక్కించుకున్న ఎన్‌సిసి కంపెనీకి నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. అనకాపల్లిలో నిర్మించతలపెట్టిన ఆసుపత్రి స్థలంపై కొంతమంది కోర్టును ఆశ్రయించడంతో, ప్రభుత్వం భీమబోయినపాంలో మంజూరుచేసింది. ఈ ఆసుపత్రి, వైద్యకళాశాలను నాడు-నేడు నిధులతో

మిగతా 2లో..

కార్మికుల ప్రాణాలకు భద్రత ఏదీ?

'లారస్' ప్రమాదంలో నలుగురు మృతి
ప్రమాద తీవ్రతను తక్కువ చేసి చూపే ప్రయత్నం
ఆందోళనలో కార్మికులు

గాయపడి మృతిచెందిన కార్మికుడు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

పరవాడ ఫార్మా సిటీలో ప్రమాదాలు ఆగడంలేదు. భద్రతా చర్యలు తీసుకున్నామని యాజమాన్యం, ప్రమాణాలు పాటిస్తున్నారని సంబంధిత ప్రభుత్వశాఖాధికారులు చెబుతున్నా అవేవీ ప్రమాదాలను నివారించడంలేదు. ప్రాణాలను కాపాడ్డంలేదు. ఏ కంపెనీలో ఏ ప్రమాదం జరిగినా యాజమాన్యం తప్పిదాలను కప్పిపుచ్చే తరహాలో ఆయా శాఖాధికారుల నివేదికలుంటున్నాయి తప్ప వాస్తవ పరిస్థితిని వివరించి పొరపాట్లు సరిదిద్దే పని చేయడంలేదు. ప్రమాదాలకు కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకున్న సందర్భాలూ చెప్పుకోదగినవిలేవు. ఫార్మా సిటీలో లారస్ కంపెనీలోని మూడో యూనిట్‌లో సోమవారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఐదుగురిలో నలుగురు చనిపోయిన విషయం బయటకు పొక్కకుండా అటు యాజమాన్యం, ఇటు అధికారయంత్రాంగం చేయని ప్రయత్నం లేదు. కార్మికుల ఆరోగ్య పరిస్థితులపై సహచర కార్మికులు తల్లడిల్లుతుంటే వైద్యం కోసం నలుగురిని కెజిహెచ్‌కు, ఒకరిని కిమ్స్‌కు తరలించినట్లు కంపెనీ

మిగతా 2లో..

విచారణ చేపట్టాలి

ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టి, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ, సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌చేశారు.

రూ.9.2 కోట్లు విలువ చేసే గంజాయి దగ్ధం

▶ వార్త మెయిన్‌లో..

వైద్య విద్యార్థి ఆత్మహత్య

▶ వార్త మెయిన్‌లో..

ప్రిలిమ్స్ సన్నద్ధతకు గడువు పెంచాలి : డివైఎఫ్‌ఐ

▶ వార్త 4లో..

సముద్రంలో పాలాభిషేకం చేస్తున్న మత్స్యకారులు

గంగమ్మకు మత్స్యకారుల పూజలు

సునామీ రాకుండా చూడాలంటూ పాలాభిషేకం

వార్త 4లో..

ఎలా బతకాలి?

సకాలంలో అందని జీతాలు, డిఎ..
తీవ్ర ఆవేదనలో పోలీస్ సిబ్బంది...

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'ప్రతి ఉద్యోగస్తుడికీ 3 డిఎలు పెండింగ్‌లో పెట్టారు.. బకాయిలు ఇవ్వడానికి చేతులు రావడం లేదు.. వారంతా చాలీ చాలని జీతాలతో ఎలా బతుకుతారు.. ప్రభుత్వమే వారందరినీ అవినీతి చేయమని ప్రోత్సహించేలా వ్యవహరిస్తోంది".. అని గతంలో పోలీసులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల గురించి 2019 ఎన్నికల ముందు పలు ఎన్నికల సభల్లో నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్ఘాటించిన సంగతిని నేటికీ ఉద్యోగులు, ఉపాధ్యాయులూ మరచిపోలేకపోతున్నారు. నెలల తరబడి డిఎలు, ఇతర అలవెన్సులేవీ ప్రభుత్వం ఇవ్వట్లేదంటూ విశాఖ పోలీసుల్లో ఈ ఆవేదన మరింత తీవ్రంగా ఉంది. పొద్దునే ఇంటి దగ్గర బయల్దేరి వివిధ రకాల విధుల్లో నిమగ్నమవుతున్న వీరిని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా చూస్తుందంటూ పలువురు కానిస్టేబుళ్లు, పోలీస్ శాఖలో వివిధ తరగతుల సిబ్బంది మనస్తాపానికి గురవుతున్నారు. విశాఖ నగర పరిధిలో పోలీస్టేషన్ల సిబ్బందిలో అను నిత్యం జీతాలు, డిఎ బకాయిలపై ప్రభుత్వం దాట వేత ధోరణిపైనే చర్చలు జరగడం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రభుత్వ రాష్ట్ర స్థాయి అధికారులు, విఐపిలు, రాజకీయ నాయకులూ వచ్చిన సందర్భంలో ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి తాము విధులు నిర్వర్తిస్తూ శభాష్ అనిపించుకుంటున్నప్పటికీ ప్రభుత్వం జీతాలు, బకాయిల విషయంలో సరైన రీతిలో స్పందించడం లేదన్న ఆవేదనను వీరు వ్యక్తం చేస్తున్నారు.

నంద్యాలలో కానిస్టేబుల్ బలవన్మరణం

ఇటీవలే కర్నూలు జిల్లా నంద్యాల 3 టౌన్ పోలీస్టేషన్ పరిధిలో ఒక కానిస్టేబుల్ మానసిక ఒత్తిడికి గురై బలవన్మరణానికి పాల్పడిన ఘటన, ఇంకా వెలుగులోకి రాని అనేక ఘటనలూ పోలీస్ కుటుంబాల్లో చోటుచేసుకుంటున్నాయని స్పష్టమవుతోంది. ఒంగోలులోనూ ఒక కానిస్టేబుల్ తీవ్ర ఆర్థిక భారంతో మృతిచెందినట్లు తెలుస్తోంది. పెండింగ్ బకాయిలు, డిఎలూ, ఇతర బకాయిలను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడంతో విశాఖ జిల్లాలో సుమారు 40వేల మంది పోలీస్ శాఖ సిబ్బంది అవస్థలకు గురవుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఉద్యోగులకు సంబంధించి ఏ ఒక్కటీ అమలు చేయలేదంటూ పోలీస్ శాఖలో దిగువ స్థాయి కానిస్టేబుల్‌లు మండిపడుతున్నారు. పోలీస్ శాఖలో జీతాలను

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

నెరవేరిన కల

చేపట్టనున్నారు. బోధనాస్పత్రి, వైద్యకళాశాల, టీచింగ్, నాన్ టీచింగ్ నివాస సముదాయం, మొదటి, రెండు సంవత్సరాల వైద్య విద్యార్థులకు తొలుత హాస్టల్స్, సీనియర్, జూనియర్ రెసిడెంట్స్‌కు నివాస భవనాలు, హాస్టల్స్, నర్సింగ్ కాలేజీ, నర్సింగ్ విద్యార్థులకు హాస్టల్ భవనాలు, స్టాఫ్ నర్సులకు నివాస భవనాలు, సెంట్రల్ కిచెన్, భోజనశాల, మార్చురీ, సెంట్రల్ డ్రగ్ స్టోర్, ఎంజిపిఎస్ ప్లాంట్ రూమ్, లిక్విడ్ ఆక్సిజన్‌ప్లాంట్, బయోమెడికల్ వేస్ట్ ప్లాంట్ రూమ్, రోగులతో పాటు వచ్చిన వారు ఉండేందుకు ధర్మశాల, క్యాంటిన్, ముఖ్యుల కోసం అతిథి గృహం వంటివి నిర్మించనున్నారు. నర్సింగ్ కాలేజీలో వంద మంది విద్యార్థులకు ప్రవేశాలు లభించనున్నాయి. ప్రవేశంలో 24 X 7 ఆసుపత్రి, తరువాత ఒపి, ఐపిడి బ్లాకులు నిర్మించేలా డిజైన్ చేశారు. 200 పడకల సామర్థ్యం కల్గిన అనకాపల్లి జిల్లా కేంద్ర ఆసుపత్రికి 30 కిలోమీటర్లు, 150 పడకల సామర్థ్యంకల్గిన నర్సీపట్నం ప్రాంతీయ ఆస్పత్రికి 18 కిలోమీటర్ల దూరంలో భీమబోయినపాలెంలో నిర్మించనున్న ఆసుపత్రి ఉంటుంది.

కార్మికుల ప్రాణాలకు భద్రత ఏదీ?

ప్రతినిధులు చెప్పుకొచ్చారు. మీడియాకు కూడా ఒకరి పరిస్థితి తీవ్రంగావున్నట్లు తప్పుడు సమాచారమిచ్చారు. సమయం గడుస్తున్న కొద్దీ ప్రమాదంలో గాయపడ్డ కార్మికుల్లో నలుగురు చనిపోయినట్లు బహిర్గతమైంది. ఈ విషయం బయటకు పొక్కాక అధికారయంత్రాంగం అప్రమత్తమైంది. కెజిహెచ్ పోస్టుమార్టం దగ్గరకు చేరుకొని పరిస్థితిని వివరించారు. లారస్ యాజమాన్యం మాత్రం ఇంతవరకు ప్రమాదంపై ప్రకటన చేయలేదు. జరిగిన ప్రమాదాన్ని తక్కువచేసి చూపి జారుకోవడానికి యాజమాన్యం చేసిన ప్రయత్నానికి, ప్రభుత్వ యంత్రాంగమూ సహకరించినట్లు కన్పించింది. ప్రమాదమెలా జరిగిందో ఫ్యాక్టరీ ఇనెస్పెక్టర్ ప్రకటించలేదు. ఈ తరహా ప్రమాదాలు తరచూ జరుగుతున్నప్పటికీ, ప్రాణాపాయం జరగకుండా భద్రతా చర్యలు పెంచడంలేదు.

ఎలా బతకాలి?

సకాలంలో చెల్లించడం లేదని గత ప్రభుత్వం నుంచీ డిఎలు బకాయిలు ఉన్నాయని పోలీసులు వాపోతున్నారు. ప్రతి ఉద్యోగస్తుడూ విధుల విరమణ జరిగినాక వెనక్కి తిరిగి చూసుకుంటే కుటుంబానికి ఏమీ ఇవ్వలేని స్థితి నెలకొందని వీరంతా అంతర్మథనానికి గురవుతున్నారు. తమ కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వీరు బాహాటంగా చెబుతున్నారు.

హక్కులు అడిగితే కేసులు : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : హక్కులు అడిగితే కేసులు బనాయించడం, ఆందోళన చేస్తే నిర్బంధాలు విధించడం వైసిపి పాలనలో జరుగుతున్నాయని ఎపిటిఎఫ్ (1938) నాయకులు ఆర్‌వి.వీరభద్రరావు ఆరోపించారు. డిమాండ్ల సాధన కోసం సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు తమకు ఉన్న ప్రయోజనాలను కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి నెలా ఒకటవ తేదీన చెల్లించాల్సిన జీతాలు, పెన్షన్లు 15 రోజులు తర్వాత గాని ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో ఉండటం బాధాకరమన్నారు. 7 విడతల డిఎ బకాయిలు, 2 కొత్త డిఎలను వెంటనే చెల్లించాలని, జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, 2003 డిఎస్‌సి ద్వారా నియమితులైన వారికి పాత పెన్షన్ వర్తింపజేయాలని, పిఎఫ్, ఎపిజిఎల్ఐ, ఆర్జిత సెలవుల నగదు బకాయిలు, ఉద్యోగ విరమణ పొందిన వారికి బెనిఫిట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.ధనుంజయనాయుడు, ఎంజె సేవియర్, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రతినిధి వర్గంగా కలెక్టరేట్‌కు వెళ్లి జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్‌కు వినతిపత్రం అందించారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ అడ్డుకుంటాం

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకొని తీరుతామని జివిఎంసి ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు పడాల రమణ చెప్పారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 634వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు కె.సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా వాణి ప్రియదర్శిని, జివిఎంసి కాంటాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్షుడు లింగాల వెంకటేష్, బొట్టా వాసు, మచ్చా బంగారయ్య, బి.గంగులు, కె.గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వార్వా, నివాస్ సావనీర్ ఆవిష్కరణ

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న వార్వా, నివాస్ ప్రతినిధులు

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : వార్వా, నివాస్ సంఘాల ఆధ్వర్యంలో జూన్ నెలలో విశాఖ నగరాభివృద్ధిపై నిర్వహించిన సెమినార్‌లో వక్తలు సమర్పించిన వ్యాసాలతో కూడిన సావనీర్‌ను సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో వార్వా, నివాస్ అధ్యక్షులు ఎన్.ప్రకాశరావు, బి.గురప్ప ఆవిష్కరించారు. నగరంలో వివిధ ప్రాంతాలు, వివిధ తరగతుల ప్రజల అభివృద్ధి కోసం అనేక సూచనలతో వ్యాసాలున్నాయి. సావనీర్‌లో నగర చరిత్ర, అర్బన్ సంస్కరణలు, పట్టణీకరణ, విద్య, చిన్న పరిశ్రమలు, ప్రభుత్వ రంగ పరిశ్రమలు, నీటి పారుదల, పర్యావరణం, ఆరోగ్యం, పన్నులు వంటి అంశాలపై వ్యాసాలున్నాయి. ఇవి నగారాభివద్ధికి ఎంతగానో ఉపకరిస్తాయని ఈ రెండు సంఘాల నాయకులు తెలిపారు. ఈ సూచనలను జివిఎంసి, విఎంఆర్‌డిఎ ఇతర సంస్థలు పరిగణనలోనికి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్వా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.ప్రకాశరావు, బిబి గణేష్, నివాస్ అధ్యక్ష కార్యదర్శులు బి.గురప్ప, పిట్టా నారాయణమూర్తి, వివిధ జోన్ల నాయకులు బి.త్రినాధస్వామి, జి.నాయుడుబాబు, కెవి.రమణమూర్తి, కె.సత్యవతి, డి.ప్రభాకరరావు, ఆర్.గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కులం, మతం పేరుతో బిజెపి విద్వేషాలు : సిపిఐ

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కులం, మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ పరిపాలన సాగిస్తోందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి ఆరోపించారు. సిపిఐ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు నూనెల సూరిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జెవి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, సిపిఐ ఆవిర్భావం నుంచి నేటి వరకు విద్యార్థులు, రైతులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, అన్ని తరగతుల ప్రజల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తూ వస్తోందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశ చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ పాలకులకు మోకరిల్లిన వారు, నేడు దేశ భక్తులుగా చలామణి అవుతున్నారని విమర్శించారు. బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీలపై ఉందని, దీనికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

కాపునాడు బహిరంగ సభ

హాజరుకాని ప్రధాన పార్టీల నాయకులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : కాపు నాయకులు కీర్తిశేషులు వంగవీటి మోహనరంగా 94వ వర్ధంతి సందర్భంగా కాపు, తెలగ, బలిజ, తూర్పుకాపు, ఒంటరి, మన్నూరు కాపు కలయికతో కాపునాడు బహిరంగ సభ సోమవారం ఎంవిపి.కాలనీలోని ఎఎస్.రాజా గ్రౌండ్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా అన్ని పార్టీల నుంచి కాపు నాయకులు హాజరవుతారని మొదట ప్రకటించినప్పటికీ ఆకస్మికంగా వైసిపి, టిడిపి, జనసేన ముఖ్య నాయకులెవరూ హాజరు కాలేదు. బిజెపి నుంచి కేవలం జివిఎల్ నరసింహారావు మాత్రమే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ, రాజకీయాలలో చరిత్ర సృష్టించిన మహానుభావుడు వంగవీటి మోహన్‌రంగా అన్నారు. కేవలం 41 ఏళ్ల వయసులోనే ఆయన హత్యకు గురికావడం బాధాకరమన్నారు. సామాజిక న్యాయం పొందాలంటే కాపు నాయకులంతా ఒక తాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరో శాసించారని కాపు నాయకులు ఇక్కడకు రావడం మానేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజేష్, తాడేపల్లిగూడెం జనసేన ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్, జివిఎంసి కార్పొరేటర్లు సేనాపతి శంకరరావు, పిసిని వరహానరసింహం, రౌతు శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, కాపు నాయకులు వడ్లమూడి లలిత్, గాదె బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

'మోడీని ఎదుర్కొనేది కెసిఆర్'

కలెక్టరేట్ : మోడీని ఎదిరించిన ఏకైక నాయకుడు కెసిఆర్ మాత్రమేనని గొర్రెల కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరివర్తి రామకృష్ణ యాదవ్ అన్నారు.

IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A288/2022 IN O.S.301/2015

Between:
Smt U.Rajyalakshmi .... Petitioner/ Plaintiff
And :
K.Gangireddy and 2 others .... Respondents/Defendants

NOTICE

Defendant No.3 :
Sri Gunta J.S.Prasad, S/O Gunta Dharmarao, Door No.2-16, Sankaram Village, Rebaka Post, Aanakapalli, Visakhapatnam district-531001.

Where as the plaintiff filed the above suit for Declaration and recovery of possession against you and the same is stands posted to 24-01-2023 for your notice through publication in the paper stated by the Honourable court.

Therefore you are hereby required to appear personally or through your advocate before the above said court on **24-01-2023** at **10-30 am** without fail and respond No.3 for the same, failing which your absence will be taken into consideration and you will be exparte and the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
J.S.SIVA PRASAD,
Advocate,
10-11-37/9,TF-3,
Kandipalli Plaza, Ramnagar,
Visakhapatnam,
9848240447

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE COURT AT VISAKHAPTNAM
E.A.544/2019 IN E.P.46/2009 IN O.S.239/1994

Between :
Smt : **Mulagada Venkata Ramana Kumari** ...D.Hr/petitioner
And
Nakka Nooka Raju and others ...J.Drs/respondents

To
Respondents/J.Drs.Nos.2 and 3 :
1) Ravipalli Lakshmi Devi, w/o Venkata Jaya Satyanarayana Swamy, Hindu r/at Krishna Nagar, Visakhapatnam.
2) Ravipalli vijaya Lakshmi, w/o B.V. Ramana Murthy, Hindu, Residing at Krishna Nagar, Visakhapatnam.

Whereas the above D.Hr. has filed the above **E.P.46/2009** against you both and others for the reliefs mentioned therein. where as it is found to the satisfaction of Honourable Court that you both have been evading consistently the receipt of summons in the above proceedings. Hence, the Honourable Court was pleased to direct substitute service of summons to you by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable Principal Senior Civil Judge Court, Visakhapatnam** on **03-01-2023** at **10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.

(By order of the Hon`ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K.KANAKA RAJU
PRASADA MOHAN
Advocates
Visakhapatnam
Ph:0891-2755164

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE COURT AT VISAKHAPTNAM
E.A. 543/2019 IN E.P.46/2009 IN O.S.239/1994

Between :
Smt : **Mulagada Venkata Ramana Kumari** ...D.Hr/petitioner
And
Nakka Nooka Raju and others ...J.Drs/respondents

To
Respondents/J.Drs.Nos.2 and 3 :
1) Ravipalli Lakshmi Devi, w/o Venkata Jaya Satyanarayana Swamy, Hindu Residing at Krishna Nagar, Visakhapatnam.
2) Ravipalli vijaya Lakshmi, w/o B.V. Ramana Murthy, Hindu, Residing at Krishna Nagar, Visakhapatnam.

Whereas the above D.Hr. has filed the above **E.P.46/2009** against you both and others for the reliefs mentioned therein. where as it is found to the satisfaction of Honourable Court that you both have been evading consistently the receipt of summons in the above proceedings. Hence, the Honourable Court was pleased to direct substitute service of summons to you by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable Principal Senior Civil Judge Court, Visakhapatnam** on **03-01-2023** at **10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.

(By order of the Hon`ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K.KANAKA RAJU
PRASADA MOHAN
Advocates
Visakhapatnam
Ph:0891-2755164

రెప్కో బ్యాంకు స్థిరాస్తి తనఖా లోన్ మేళా

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : రెప్కో బ్యాంకు స్థిరాస్తి తనఖా లోన్ మేళా 2023 జనవరి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని ఎన్ఎడి జంక్షన్ శాంతి నగర్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ తెలిపారు. ప్రోసెసింగ్ ఫీజులో 50 శాతం రాయితీతో తక్కువ వడ్డీకే త్వరితగతిన రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు బ్రాంచ్‌ను సంప్రదించాలని సూచించారు.

విశాఖ సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : విశాఖపట్నంలోని ప్రధాన సమస్యలపై బిజెపి పోరాటం సాగిస్తోందని ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు తెలిపారు. విశాఖలోని బిజెపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడిచిన పార్లమెంటు సమావేశంలో ఆంధ్రప్రదేశ్ సమస్యలపై తాను ప్రశ్నించానని చెప్పారు.

IN THE HONOURABLE COURT OF THE IVth ADDL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
E.P. 229/2019 in A.A 6/2014

Between :
The Citizen Co-Operative Socitey Limited Rep by its Branch Manager S.Sanyasinaidu ...DHR
And
Sri S.V.S RangaRao & other ...JDRS

NOTICE

To,
JDR - 4
Smt. KAJA BABY
W/o K.V.Narayana Rao D.No.7-9-10, Near Paradesamma Gudi, Panthulugari Meda old Gajuwaka, Visakhapatnam.

Please take notice that the above named DHR Bank Instituted the above E.P. against all of you for Declaration and other Reliefs, Costs etc. all of you are here by summoned to appear in the above court in person or through a pleader duly instructed and the Matter stands posted to 05-01-2023 at 10:30 A.M for your appearance in default of your appearance on that day the E.P. will be Heard and determined in your absence bearing to the material available in the court

KODURU SREENIVASARAO
SIVAKUMARI JALADI
Advocates
Visakhapatnam
Cell : 9885166648
Visakhapatnam
Dt : 26-12-2022

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE COURT AT VISAKHAPTNAM
E.A.616/2018 IN E.P.46/2009 IN O.S.239/1994

Between :
Smt : **Mulagada Venkata Ramana Kumari** ...D.Hr/petitioner
And
Nakka Nooka Raju and others ...J.Drs/respondents

To
Respondents/J.Drs.Nos.2 and 3 :
1) Ravipalli Lakshmi Devi, w/o Venkata Jaya Satyanarayana Swamy, Hindu, r/at Krishna Nagar, Visakhapatnam.
2) Ravipalli vijaya Lakshmi, w/o B.V. Ramana Murthy, Hindu, Residing at Krishna Nagar, Visakhapatnam.

Whereas the above D.Hr. has filed the above **E.P.46/2009** against you both and others for the reliefs mentioned therein. where as it is found to the satisfaction of Honourable Court that you both have been evading consistently the receipt of summons in the above proceedings. Hence, the Honourable Court was pleased to direct substitute service of summons to you by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable Principal Senior Civil Judge Court, Visakhapatnam** on **03-01-2023** at **10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.

(By order of the Hon`ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K.KANAKA RAJU
PRASADA MOHAN
Advocates
Visakhapatnam
Ph:0891-2755164

తాగునీటి సమస్యపై వినతి

జెడ్‌సికి వినతిపత్రం అందిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జోన్ పరిధిలోని తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ టిడిపి నేతలు సోమవారం జెడ్‌సి ఎస్.వెంకటరమణకు నతి పత్రం అందజేశారు.మున్సిపాలిటీ సమయంలో ఏళ్ల క్రితం వేసిన పైపులైన్లు పాడవ్వడంతో తరచూ నీటి సమస్య తలెత్తుతోందని, వారానికి మూడు రోజులు తాగునీటి సరఫరా కష్టమౌతోందని వివరించారు. నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయకులు సిహెచ్ రమణ, ఎం సంజీవకుమార్, కొక్కిరి అప్పన్న ఉన్నారు.

క్వారీ కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి- మధురవాడ : ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వలన వేల మంది మధురవాడ క్వారీ వర్కర్స్ ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సొసైటీ కార్యదర్శి వాండ్రాసి రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సొసైటీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో కార్పొరేట్ సంస్థలకు కొండలను కట్టబెడుతున్నాయని, వారు భారీ యంత్రాలతో కొండలను పిండిచేసి, పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. ఎండాడలో సాంప్రదాయ పనిముట్లతో వందేళ్లుగానడుస్తున్న క్వారీని పట్టణీకరణ పేరుతో ఆపేయడం ప్రభుత్వాల వివక్షకు అద్దం పడుతోందన్నారు. సాగునీరు అందుబాటులో లేక మధురవాడ పరిసర ప్రాంతాల్లో సామాన్యజనం క్వారీలపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వారి ఉపాధికి గండికొట్టొద్దని కోరారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి ద్వారా సిఎం జగన్ దృష్టికితీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పిల్లా అప్పన్న, కార్యవర్గ సభ్యులు నమ్మి నరిసింహులు, నాగోతి అచ్చారావు, బొట్ట చిన్నారావు, కింతాడ బండయ్య, కొల్లి కొండలరావు, గంటా పాపారావు, కొర్రాయి శ్రీను పాల్గొన్నారు.

తోగరువు హైస్కూల్‌ను సందర్శించిన ఆర్‌జెడి

ట్యాబ్‌లను పరిశీలిస్తున్న ఆర్‌జెడి జ్యోతికుమారి

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ, తోటగరువు జిల్లా పరిషత్ హైస్కూలును ఆర్‌జెడి జ్యోతికుమారి సోమవారం సందర్శించారు. 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబ్‌లను పరిశీలించారు. ఎంతమందికి ట్యాబ్‌లు అందజేసారు. ఇంకా ఎంతమందికి ఇవ్వాల్సి ఉంది తదితర విషయాలను హెచ్ఎం భవానీని అడిగి తెలుసుకున్నారు. ట్యాబ్‌లో బైజూస్ యాప్ ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలో అనే విషయాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.

క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి -గాజువాక : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని టిఎస్ఆర్ టిబికె కళాశాల చైర్మన్ టి.బలరామకృష్ణ అన్నారు. కాలేజీకి చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలోల రాణించి, పతకాలు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కాలేజీ ఆవరణలో బాక్సింగ్ పోటీల్లో రాణించి, రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని సాధించిన బీకాం విద్యార్థి వెంకట మౌళి, 70కిలోల బాడీ బిల్డింగ్ విభాగంలో రజత పతకాన్ని సాధించిన బిఎస్‌సి విద్యార్థి బి.వినోద్‌లను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలను సాధించి కాలేజీ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.

వైసిపిని గెలిపించే బాధ్యత కన్వీనర్లదే

సమావేశంలో మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- ఆనందపురం : రానున్న ఎన్నికలలో వైసిపి విజయమే ధ్యేయంగా సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, పార్టీ నాయకులు పనిచేయాలని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ పరిశీలకులు పి.బాలరాజు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్‌లో సచివాలయ కన్వీనర్లు, పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, సచివాలయ పరిధిలో ముగ్గురు కన్వీనర్లు ఉంటారని, వారు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి, రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపునకు కృషి చేయాలన్నారు. వాలంటీర్లు, పార్టీ కేడర్‌ను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించిన లక్ష్యం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో భీమిలి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, పార్టీ అధ్యక్షుడు బంక సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, పెదబాబు, గాడు వెంకటప్పడు, గాడు శ్రీను, బి మణిశంకరనాయుడు, బోనీ అప్పలనాయుడు, గంగిరెడ్డి శ్రీను, కాకర వెంకటరమణ, రౌతు శ్రీను, మూడు మండలాల నేతలు పాల్గొన్నారు.

ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

గాజువాకలో పార్టీ పతకావిష్కరణలో పాల్గొన్న సిపిఐ నేతలు

ప్రజాశక్తి- గాజువాక : నియోజక వర్గంలోని పెద గంట్యాడ, గాజువాక, చినగంట్యాడలో సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పెదగంట్యాడ పార్టీ కార్యాలయం వద్ద సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఎజె.స్టాలిన్, చినగంట్యాడ కూడలి వద్ద వై.ధనుంజయరావు, పాత గాజువాక కూడలిలో నియోజకవర్గ పార్టీ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ పార్టీ పతాకాలను ఆవిష్కరించారు.సిపిఐ నాయకులు జి.ఆనంద్, కె.అచ్యుతరావు, పి.దుర్గారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు పళ్లేటి పోలయ్య, కె. పోతయ్య, జి.ఆనంద్, కర్రి వెంకటరావు, ఎం.రామారావు, దాసరి సుధాకర్, బాపయ్య, వెంకటేశ్వర రావు, మహిళా నేతలు పిల్లా సూర్యపద్మ, అప్పారి శ్రీలక్ష్మి, కెవి. కుమారి పాల్గొన్నారు.

మధురవాడ : సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మధురవాడ పార్టీ కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని మధురవాడ క్వారీ సొసైటీ అధ్యక్షులు పిల్ల అప్పన్న ఎగరవేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వి.సత్యనారాయణ, యూనియన్ సెక్రటరీ వి.రవి, మేఘూరావు, బేగం పాల్గొన్నారు.

ఆరిలోవ : సిపిఐ ఆరిలోవ జోన్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకని ఆరిలోవ, అంబేద్కర్ కూడలి వద్ద సిపిఐ మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.విమల పతాకావిష్కరణ చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపైనా, ప్రజలపై వేస్తున్న భారాలను వెంటనే రద్దు చేయాలని నినాదాలు చేసారు. సిపిఐ తూర్పు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె.రెహ్మాన్, నాయకులు ఎ.దేవుడమ్మ, కె.లక్ష్మణరావు, రమణ, కాసుబాబు, రవి, చిరంజీవి పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్ వినియోగంలోకి తేవాలని వినతి

మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న నరసింహపాత్రుడు

ప్రజాశక్తి- గాజువాక: జివిఎంసి 65వ వార్డు గత పాలకవర్గం నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌ను తక్షణమే వినియోగంలోకి తేవాలని వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు కోరారు. సోమవారం మేయర్ హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ రాజబాబులకు వినతిపత్రం అందజేశారు.
గాజువాక జోన్ ఎక్కడా లేనివిధంగా క్రీడాకారుల కోసం ఈత కొలను నిర్మించినప్పటికీ, దాన్ని వినియోగంలోకి తేవడంలో విఫలం వల్ల ప్రస్తుతం చెత్తాచెదారంతో అధ్వానంగా తయారైందన్నారు. తక్షణమే దీన్ని వినియోగంలోకి తెచ్చి క్రీడాకారులు, పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. దీనిపై మేయర్, కమిషనర్ స్పందిస్తూ, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి వినియోగంలోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..

విద్యార్థులకు ట్యాబుల పంపిణీ

ప్రజాశక్తి-ఆనందపురం: మండలంలోని గండిగుండంలో 19 మందికి, శొంఠ్యాంలో 68 మంది 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లను ఎంపిపి పీ డాక్టర్ మజ్జి శారద ప్రియాంక అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ, ఆధునిక విద్యాబోధనకు ట్యాబ్‌లు ఉపయోగపడతాయని, విద్యార్థులు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. ఎంఇఒ ఎస్.పద్మావతి, వైసిపిమండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, గండిగుండం సర్పంచ్ గండేటి శ్రీను, శొంఠ్యాం సర్పంచ్ లంక లావణ్య, రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ట్యాబులు పంపిణీ చేస్తు న్న ఎంపిపి శారద ప్రియాంక

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

ఆటో ప్రచారాన్ని ప్రారంభిస్తున్న జెడ్‌సి

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ నెల 27,28 తేదీల్లో ఐసిఒపి ద్వారా భీమిలిలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సహాయ సంచాలకులు షఫీ మహమ్మద్ సోమవారం తెలిపారు. ఎగ్జిబిషన్లు, వర్క్‌షాపులు, సమావేశాలు, అవగాహన ర్యాలీలు నిర్వహిస్తామని వివరించారు. సోమవారం భీమిలిలో ఆటో ప్రచారాన్ని జెడ్‌సి వెంకటరమణ జెండా ఊపి ప్రారంభించారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆనందపురం: ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన గొట్టిపల్లి బస్‌స్టాప్ వద్ద చోటుచేసుకుంది. వివరాలివి. అనందపురం మండలం గొట్టిపల్లి గ్రామానికి చెందిన సబ్బవరపు శివన్నారాయణ (50) వెల్లంకి నారాయణ కాలేజీలో హౌస్ కీపింగ్ పనులు చేస్తున్నాడు. ఎప్పటిలాగే ఆదివారం సాయంత్రం పనులు ముగించుకొని ఇంటికి వచ్చే క్రమంలో ఆటో ఎక్కాడు. తన గ్రామానికి చెందిన ఎద్దు శ్రీను ఆటోపై వస్తుండగా గొట్టిపల్లి బస్‌స్టాప్ దగ్గర ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న శివన్నారాయణ తలకు, ఛాతికి బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి భార్య సబ్బవరపు పైడమ్మ ఫిర్యాదు మేరకు సిఐ రామచంద్రరావు ఆధ్వర్యంలో ఎస్ఐ శ్యాంసుందర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పంచకర్లను కలిసిన ఇంటక్ నేతలు



రమేష్‌బాబును అభినందిస్తున్న ఐఎన్‌టియుసి నేతలు

ప్రజాశక్తి ములగాడ : విశాఖ జిల్లా వైసిపి అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబును ఐఎన్‌టియుసి జిల్లా నేతలు మంత్రి రాజశేఖర్, బోగవిల్లి నాగభూషణం తదితరులు సోమవారం పంచకర్ల నివాసంలో మార్యదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా విశేష అనుభవం ఉన్న రమేష్‌బాబు నేతృత్వంలో విశాఖ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసిపి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు కె. ఈశ్వరరావు, నీరుకొండ రామచంద్రరావు, పాల్గొన్నారు.

రోడ్డు పక్కన దుకాణాలు తొలగించొద్దు

ప్రజాశక్తి -ఆనందపురం : రోడ్డు పక్కన షాపులు తొలగించరాదని బాధితులు మొరపెట్టుకున్నారు. సోమవారం . ఆనందపురం మండల పరిషత్తు కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తగరపువలస ఇఎస్ఐ ఆసుపత్రి పక్కన రోడ్డుపై గత 15 ఏళు గా54 మంది బాధితులు ప్రభుత్వ పన్నులు చెల్లించి, షాపులు పెట్టుకొని జీవనోపాధి పొందుతున్నామన్నారు. ఇటీవల షాపులు తొలగిస్తామంటూ జివిఎంసి అధికారులు బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ, బాధితులకు ప్రత్యామ్నాయం చూపే వరకు దుకాణాలను తొలగించవద్దని సూచించారు.

స్పీడ్ బ్రేకర్లకు పెయింటింగ్

ప్రజాశక్తి -భీమునిపట్నం : వేగం నియంత్రణ ద్వారా ప్రమాదాలను అరికట్టేందుకు వేసి స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ చిరంజీవి ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులోని పలు స్పీడ్ బ్రేకర్లకు జీబ్రా క్రాసింగ్ పెయింట్ వేశారు. తద్వారా స్పీడ్‌బ్రేకర్లును గుర్తించి, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పోలీసులు చేపడుతున్న చర్యలపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్సాహంగా ఫుట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టి వలస ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో సోమవారం ఫుట్‌బాల్ లీగ్ పోటీలు ఉత్సాహభరితం వాతావరణం సాగాయి. పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు లీగ్‌పోటీలో పోలమాంబ జట్టు, 6-1 గోల్స్ తేడాతో విజ్జు లెవెన్స్ జట్టుపై నెగ్గిందని, పోలమాంబ జట్టు ఆటగాడు రామకృష్ణ అత్యధిక గోల్స్ కొట్టాడని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు జామి కృష్ణ, ఎం రాంజీ, చిన్ని రెడ్డి, మహేష్, పందిరి శ్రీను, వెంకట్, ప్రధాన కార్యదర్శి అక్కరమాని చినబాబు పాల్గొన్నారు.

ప్రిలిమ్స్ సన్నద్ధతకు గడువు పెంచాలి

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నేత విజయ

ప్రజాశక్తి -కంచరపాలెం : ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు రెండేళ్ల వయా పరిమితి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పి. విజయ తెలిపారు. ఇదే సమయంలో ప్రిలిమ్స్ అభ్యర్థులు సన్నద్ధతకు గడువు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివైఎఫ్ఐ, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి నిర్వరామ పోరాట ఫలితమే పోలీసు ఉద్యోగాలకు వయా పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం పెంచిందన్నారు. అయితే పరీక్షకు సన్నద్ధం అయ్యే వారికి 50 రోజుల సమయం సరిపోదని, సిలబస్ కూడా పూర్తవ్వదనీ, ప్రిలిమ్స్ కూడా గడువు పెంచాలని కోరారు. రాష్ట్రంలో పోలీస్‌శాఖలో ఖాళీగా ఉన్న 21 వేల పోస్టులు భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా జైళ్ల, అగ్నిమాపకశాఖలోనూ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జోన్ అధ్యక్ష ,కార్యదర్శులు: బి. ప్రసాద్, ఎస్. శ్రావణ్‌కుమార్, శరత్, వార్డ్ ప్రెసిడెంట్, బి.మురళి, సెక్రటరీ పి.రాజశేఖర్ పాల్గొన్నారు.

గంగమ్మకు మత్స్యకారుల పూజలు

గంగమ్మకు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నగర మేయర్

ప్రజాశక్తి- సిరిపురం : సునామీలాంటి విళయాలతో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా సకల ప్రజలను కాపాడాలని కోరుతూ గంగమ్మకు మత్స్యకారులు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం 19వ వార్డు పెదవాల్తేరు, పెదజాలారిపేటలో గ్రామ దేవత మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో గంగమ్మకు పాలాభిషేకం, ప్రత్యేక పూజల్లో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇండోనేషియా సుమత్రా దీవిలో భూకంపంతో సంభవించిన సునామి విళయంతో భారత్‌తోపాటు 14దేశాల్లో సముద్రతీరమంతా అతలాకుతలమైందని, దాదాపు 2.27లక్షల మంది ప్రాణాలతోపాటు భారీ ఆస్తినష్టం సంభవించిందన్నారు. అలాంటి విపత్తులు మళ్లీ రాకుండా గగమ్మకు పూజలు నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పేర్ల విజయ్‌చందర్, వైసిపి నేత పరదేశి, టిడిపి నేత తెడ్డు రాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దంత వైద్య కళాశాలలో విజ్ఞాన ప్రదర్శన

దంత శాస్త్ర విజ్ఞాన ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక సంగివలస, అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాలలో ప్రజా దంత వైద్య విభాగం సారథ్యంలో సోమవారం దంత శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ వంశీకృష్ణారెడ్డి ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు జరుగు ప్రదర్శనలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు. దంత వైద్య కళాశాలలో అందుతున్న సేవలు, దంత చికిత్సలు, నోటి ఆరోగ్యం ఆవశ్యకతపై ప్రదర్శన తిలకించేందుకు వచ్చిన వారికి దంత వైద్యులు, సిబ్బంది, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్

సర్టిఫికెట్లు అందుకున్న వారితో మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి- భీమునిపట్నం: పేద ప్రజలకు స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గడచిన ఆరేళ్లుగా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని రాష్ట్రమంత్రి గుడివాడ అమర్‌నాథ్ కొనియాడారు. స్థానిక చినబజారు, డచ్ రోడ్డులో నిర్వహించిన ఫౌండేషన్ ఆరవ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలతో ఓ పెద్ద కుటుంబం ఏర్పరచుకోవడంలో ఉన్న సంతృప్తి వెల కట్టలేనిదన్నారు. ఫౌండేషన్ విస్తృతికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఫౌండేషన్ చైర్మన్ కె శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణనిచ్చేందుకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లు, పేదలకు చీరలు, దుప్పట్లు, నిత్యావసరాలను పంపిణీ చేశారు. సభలో ఆర్ఆర్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వై శ్రీనివాస్, మైనింగ్ కార్పొరేషన్ ఎండీ పి.విజయభాస్కర్, బిఎస్ఎఫ్ విశ్రాంత కమాండెంట్ కెఎస్ఎన్ మూర్తి, సిఐ కె లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

వేంకటేశ్వరుని సన్నిధిలో తాళ్లపాక వంశీయులు

వెంకటేశ్వరుని దర్శించుకున్న హరినారాయణాచార్యులు

ప్రజాశక్తి-మధురవాడ : రుషికొండ సమీపంలో టిటిడి నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అన్నమాచార్య వంశీయులు 12వ తరం తాళ్లపాక స్వామి హరినారాయణ ఆచార్యులు సోమవారం తొలిసారిగా దర్శించారు. ఆలయ ఎఇఒ రమేష్ సాంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. వెంకటేశ్వరస్వామిసమేత పద్మావతి, గోదాదేవి అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, అన్నమయ్య సేవా ట్రస్ట్ డైరెక్టర్ కె సునీతఆనంద్ పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించిన తాళ్లపాక హరినారాయణాచార్యులు

సింహాచలం: సింహాద్రి అప్పన్నను తాళ్లపాక వంశానికి చెందిన హరినారాయణ ఆచార్యులు సోమవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఇన్‌స్పెక్టర్ సిరిపూర్ కనకరాజు, ట్రస్ట్ బోర్డు సభ్యుడు దినేష్ రాజు ఆలయ సాంప్రదాయ ప్రకారం సాదరంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం, స్వామి శేషవస్త్రాన్ని ప్రసాదాన్ని అందించారు.

వంగవీటి రంగాకు ఘననివాళి

ములగాడలో పండ్లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న సురేష్

ప్రజాశక్తి - ములగాడ : పశ్చిమ నియోజకవర్గ పారిశ్రామిక ప్రాంతంలో వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతిని రాయపు రెడ్డి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలు, మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 60 వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ పీవీసురేష్, చైర్మన్ బలిరెడ్డి అప్పారావు, 40వ వార్డు కార్పొరేటర్ గుండప్ప నాగేశ్వరరావు, పారిశ్రామిక ప్రాంత కాపునాడు అధ్యక్షులు పాండురంగ జయరాజు, రేవల్ సత్యనారాయణ, గంగిరెడ్ల రాజు, గంట వర్మ, సతాయరావు, నారాయణ రావ, పెంటారావు, రామునాయుడు, బాలు, పారిశ్రామిక ప్రాంత కాపు నాయకులు యువత అది పాల్గొన్నారు.

సింహాచలం: 98వ వార్డు పైడితల్లమ్మ గుడి వద్దనున్న వంగవీటి రంగా విగ్రహానికి వార్డు కార్పొరేటర్ పివి. నరసింహం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫణి మనోహర్, మణిబాబు టిడిపి అధికార ప్రతినిధి సత్యవాడ శంకరరావు, జెర్రిపోతుల నరసింహమూర్తి, బంటుపల్లి రామకృష్ణ, బున్ని అప్పన్న పాల్గొన్నారు.

ఆలోచింప చేసిన 'చాప కూడు'

ఆరిలోవ : హనుమంతువాక సమీపం సంజయ్‌గాంధీ కాలనీలో వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక నాయకుడు సేనాపతి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాపకూడు (సహపంక్తి భోజనం) ఆకట్టుకుని, ఆలోచింపజేసింది. కులాలకు అతీతంగా అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసారు. వైసిపి నేత అక్కరమాని వెంకటరావు, పలు పార్టీల నేతలు రంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజు, ప్రజా గాయకుడు దేవిశ్రీ, వైదా నారాయణరావు, నాగేశ్వరరావు, లాయర్ సురేష్, దళిత నాయకులు పెద్దాడ రమణ, అలమండ రమణ, మధుపాడ రవి, సమయం హేమంత్ పాల్గొన్నారు.

ఆరిలోవలో రంగాకు నివాళులర్పిస్తున్న కాపు నేతలు

సమస్యల పరిష్కారానికే గడపగడపకూ..

ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : ఇంటింటికీ వెళ్లి సమస్యలను, సంక్షేమ పథకాల అమలును తెలుసుకుని వాటిని పరిష్కరించడమే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఉద్దేశ్యమని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు అన్నారు. సోమవారం 26వ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి, శివాలయం చైర్మన్ బొడ్డేటి కిరణ్ కుమార్, మాజీ కార్పొరేటర్ పోతు సత్యనారాయణ, రాము, వైసిపి నేతలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

బిహెచ్‌పివి పాఠశాల 1997 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి -గాజువాక : బిహెచ్‌పివి పాఠశాలకు చెందిన 1997బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ఆనాటి ఉపాధ్యాయుల అపూర్వ కలయిక సోమవారం జరిగింది. అమెరికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో స్థిరపడిన 11మంది విద్యార్థులతోపాటు అలనాటి 20మంది ఉపాధ్యాయులు ఒకే చోట చేరి పరస్పరం ఆత్మీయ పలకరింపులు, యోగక్షేమాలు తెలుసుకోవడం వంటి అద్వితీయమై ఘటనలో అందరూ ఆనందంగా గడిపారు. పాతజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.పాల్గొన్న వారిలో వై సుహాసిని, జ్యోత్స్న సుజాత, సంధ్య, రాజేష్, హరి ఉన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు డిపాజిట్ వాపసు

చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ ముర్రు వాణి

ప్రజాశక్తి -కంచరపాలెం : జివిఎంసి 57వ వార్డులో టిడ్కో ఇళ్ల కోసం గత టిడిపి ప్రభుత్వం హయాంలో డిపాజిట్‌గా కట్టిన డిడిలకు సంబంధించిన డబ్బులు లబ్ధిదారులకు వాపసు చేశారు. సోమవారం చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు కార్పొరేటర్ ముర్రు వాణి అందజేశారు. అప్పట్లో టిడ్కో ఇళ్ల మంజూరైన లబ్ధిదారులు డీడీల చెల్లించగా, తర్వాత ప్రభుత్వ మారడంతో చోటుచేసుకున్న మార్పులు నేపథ్యంలో కొందరిని అనర్హులుగా చేర్చారు. అయితే అప్పట్లో వారు కట్టిన డబ్బులు తిరిగి చెల్లించలేదు. ఈ నేపథ్యంలో వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ చొరవతో అధికారులు స్పందించి అప్పట్లో కట్టిన డబ్బులను తిరిగి ఇచ్చేశారు. సిఐ నారాయణరావు, వెల్ఫేర్ సెక్రటరీ కృష్ణ పాల్గొన్నారు

భక్తులతో కిక్కిరిసిన సింహగిరి

ప్రజాశక్తి- సింహాచలం: వరుస సెలవులతో భక్తులు పోటెత్తడంతో సోమవారం సింహగిరి కిటకిటలాడింది. స్థానికులతోపాటు బెంగాల్, మిజోరాం, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు, భక్తులు అధిక సంఖ్యలో క్యూలైన్‌లో స్వామి దర్శనానికి వేచి యున్నారు. ఇతర ప్రాంతాల భక్తుల రాకతో సింహాచలం లోని టూరిస్ట్ లాడ్జిలన్నీ నిండిపోవడంతో భక్తులు రోడ్లపైనా, బస్సుల్లో బస చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

'ఉక్కు' డైరెక్టర్‌కు సత్కారం

అరుణ్‌కాంతిని సత్కరిస్తున్న ఒబిసి అసోసియేషన్

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ ఉక్కు కర్మాగారంలో డైరెక్టర్స్ (ప్రాజెక్ట్స్)గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అరుణ్ కాంతి బగ్చీని ఛాంబర్‌లో కలిసిన ఒబిసి అసోసియేషన్ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగించేందుకు తమువంతు ప్రయత్నాలు చేయాలని అసోసియేషన్ నాయకులు ఆయనను కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అడహక్ అధ్యక్షులు కోమటి రవిశంకర్, ప్రధాన కార్యదర్శి నక్క వెంకటరమణ, నెల్లి అప్పలరాజు, కొణతాల శ్రీనివాసు, పిల్లి చంద్రరావు, చిన్నారావు, రాజమోహన్, విఎస్ఆర్ మూర్తి, గోవిందరాజు, పెంటారావు పాల్గొన్నారు.

విఓఎల సంఘం రాష్ట్ర మహాసభ పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లిలో ఈ నెల 29, 30 తేదీల్లో జరుగు ఆంధ్రప్రదేశ్ వెలుగు విఒఎ (యానిమేటర్ల) సంఘం (సిఐటియు) 4వ రాష్ట్ర మహాసభ వాల్ పోస్టరును స్థానిక సిఐటియు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వివి శ్రీనివాసరావు, అధ్యక్ష కార్యదర్శులు కె.సూరిబాబు, సిహెచ్ రూపాదేవి మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు మహాసభల సందర్భంగా 29న ఉదయం 10 గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గవరపాలెం పార్క్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో ఉభయగోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రూపాదేవి, కె.ధనలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ప్రసంగిస్తారని చెప్పారు. వివి.రమణ రైతు భారతిలో రెండో రోజు ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. గత మూడేళ్లలో వివోఏలు ఎదుర్కొంటున్న సమస్యలు, కాల పరిమితి సర్క్యులర్ రద్దు, వేధింపులు, తొలగింపులు, ఉద్యోగ భద్రతపై సమీక్ష నిర్వహించి, భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపకల్పన చేస్తామని తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. వివోఎలు పెద్ద సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు, రూపాదేవి, సూరిబాబు

ర్యాంకింగ్ పత్రాన్ని చూపుతున్న డైట్ చైర్మన్ రత్నాకర్ తదితరులు

డైట్ కళాశాలకు ఎఐసిటిఇ స్కిల్ అవార్డు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలకు భారత సాంకేతిక విద్య కౌన్సిల్ అండ్ ఎడ్యుకేషన్ స్కిల్ అవార్డు దక్కింది. డైట్ అధ్యాపకులు, విద్యార్థులు ఏఐసిటిఈ, ఎడ్యు స్కిల్ ఇంటర్ షిప్‌లో అత్యధిక శాతం ఉత్తీర్ణులైన నేపథ్యంలో అఖిల భారత స్థాయిలో 31వ ర్యాంకు సాధించినట్లు కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ తెలిపారు. నైపుణ్య కోర్సులను ప్రోత్సహించిన ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా నరసింహానికి ప్రిన్సిపల్ ఎక్స్‌లెన్స్ అవార్డు-2022 రావడంతో ఆయన్ను రత్నాకర్ అభినందించారు. దీనివల్ల విద్యార్థులకు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మిన్ డాక్టర్ కెవిస్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మారయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

జిత్తుగ మారయ్య ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి- కె.కోటపాడు

జిత్తుగ మారయ్య ఆశయ సాధనకు కృషి చేస్తున్నట్లు ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర దేముడు తెలిపారు. జిత్తుగ మారయ్య 26వ వర్ధంతి సందర్భంగా మండలంలోని గొండుపాలెం గ్రామంలో సోమవారం మారయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేముడు మాట్లాడుతూ ఎన్నో నిర్బంధాలు దౌర్జన్యాలు ఎదుర్కొని 1943లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎస్ఆర్ దాట్ల, వీరవెల్లి వెంకట కనక రత్నం రాయుడు, శ్రీరామ్మూర్తి, బల్ల నారాయణమూర్తి తదితరులతో కలిసి మారయ్య కల్లుగీత కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. జిత్తిగ మారయ్య ఆధ్వర్యంలో సంఘం అనతి కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతట వ్యాపించిందని తెలిపారు. తమ సంఘం చేసిన అనేక పోరాటాల ఫలితంగానే అనేక హక్కులు పొందడంతో పాటు 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛను సౌకర్యం వచ్చినట్లు చెప్పారు. దేవాలయాల వద్ద తప్ప ఎక్కడైనా కల్లును అమ్ముకునే హక్కును పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన సంఘం నాయకులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

స్పందనకు 170 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమాన్ని 170 అర్జీలు అందాయి. కలెక్టర్ రవి పఠాన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి సీతామహాలక్ష్మి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. డిఆర్వో వెంకటరమణ వికలాంగుల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వారి నుంచి అర్జీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం చేసుకున్న అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఎస్పీ కార్యాలయంలో...

జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 19 ఫిర్యాదులు వచ్చాయి. వారి సమస్యలు తెలుసుకుని సమస్యలు చట్ట పరిధిలో పరిష్కరించాలని కోరారు.

అర్జీదారుల సమస్యలు వింటున్న కలెక్టర్ రవి, జెసి కల్పనాకుమారి

వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లపై నిరసన

ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న తెలుగు రైతు నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి

వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం అనకాపల్లి ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు అంటే రైతు మెడకు ఉరితాళ్లు బిగించడమే అవుతుందన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా జగన్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు మాట్లాడుతూ ఒకవైపు పెట్టిన పెట్టుబడులు రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే మరోవైపు విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించి రైతును మరింత కుదేలు చేయడం దారుణమన్నారు. తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి మునలి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి మాట్లాడుతూ ఎన్నికల ముందు జిల్లాలో సుగర్ ఫ్యాక్టరీలను ఆధునికీకరించి క్రషింగ్ జరిపిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు నడుస్తున్న కర్మాగారాలను వేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు నాయకులు అక్కిరెడ్డి రమణబాబు, కాలింగ సన్యాసినాయుడు, మళ్ల నరసింగరావు, పుల్లింగల గోవింద, పేరపు కొండబాబు, బంటు గణేష్, కె.కోటేశ్వరరావు, జి వెంకటరావు, పెంటకోట లోవకృష్ణ, భీమరశెట్టి శ్రీనివాసరావు, కాండ్రేగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

'శతాబ్ది గాయకుడు ఘంటసాల' పుస్తకావిష్కరణ

ఘంటసాల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి

హైదరాబాద్ వాసి చల్లా సుబ్బారాయుడు రచించిన 'శతాబ్ది గాయకుడు ఘంటసాల' పుస్తకాన్ని ఘంటసాల శతజయంతి వేడుకల్లో భాగంగా సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద సమావేశ మందిరంలో సోమవారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా స్థాయి పాటల పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంపీ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. జడ్జీలుగా తేజేశ్వరి, విశ్వనాథం, ఆనందరావు, పండూరి సత్యనారాయణ వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు విష్ణుమూర్తి, కదిరి రాము, బిఎ స్వామి, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్ల నాగభూషణం, విన్నకోట నీలేష్ గుప్తా, బల్ల శ్రీనివాసరావు, అల్లాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రారంభం

ప్రజాశక్తి- చోడవరం : మండలంలోని లక్ష్మవరం పిఎసిఎస్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు బి శ్రీనివాసరాజు, స్థానిక సర్పంచ్ ఎస్‌వి రమణ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని నేరుగా గ్రామంలోనే అమ్ముకోవచ్చని తెలిపారు. దళారీలను నమ్మి మోసపోవద్దని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, కె.రాము, సిఇఒ జె.సోమునాయుడు, ప్రసాద్, బి సంధ్య, కె.జగ్గీబాబు, ఆర్‌బికె అగ్రికల్చర్ అధికారి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును ప్రారంభిస్తున్న శ్రీనివాసరాజు

మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు నాగజగదీశ్వరరావు

పేదల పింఛన్లు రద్దుచేస్తే ఆందోళన

ప్రజాశక్తి-అనకాపల్లి : అర్హులైన పేదల పింఛన్లను ప్రభుత్వం రద్దు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు హెచ్చరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ నిబంధనల పేరుతో అనకాపల్లి జిల్లాలో 8వేల నుంచి 10వేలు వరకు పింఛన్లు రద్దు చేసేందుకు, ప్రతి సచివాలయం పరిధిలో 50 సామాజిక పింఛన్లు రద్దు చేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. 15 రోజుల్లో పింఛన్ అర్హతను నిరూపించుకోవాలని వాలంటీర్ల ద్వారా నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఒక వైపు పింఛను రూ.2,750కు పెంచుతూ, మరోవైపు నిబంధనల పేరుతో కుదించడం దారుణమన్నారు. గత మూడేళ్లలో లేని నిబంధనలు అర్ధాంతరంగా తేవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో టిడిపి నాయకులు ఉగ్గిన రమణమూర్తి, కడిమిశెట్టి నరసింగరావు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన స్టీల్‌ప్లాంట్ డిప్యూటీ మేనేజర్‌కు సన్మానం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : వైజాగ్ స్టీల్ ప్లాంట్ డిప్యూటీ మేనేజర్‌గా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన వేమూరి రామారావు, లలిత కుమారి దంపతులను హరిపాలెం, అందాలపల్లి సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అచ్చుతాపురంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వికలాంగుల ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు పట్నాయక్ మాట్లాడుతూ రామారావు సహాయ సహకారాల వల్లే తమ ఆశ్రమం విజయవంతంగా నడుస్తుందని తెలిపారు. ఆయన పలు సేవా కార్యక్రమాలు, రక్త సేకరణ శిబిరాలు, ఆర్థిక సహాయ కార్యక్రమాలు చేపట్టి పలువురి మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవ సమితి హరిపాలెం అందాలపల్లి సభ్యులు కర్రి ఆది నాగేశ్వరరావు, మారిశెట్టి వెంకట అప్పారావు, దాడి మత్స్య రాజు, పాండురంగారావు, ఎస్.శివ గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రామారావు దంపతులను సన్మానిస్తున్న సత్యసాయి సమితి సభ్యులు

ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నేతలు కుమార్, పైలా తదితరులు

నిరుద్యోగులను మోసగించిన జగన్

ప్రజాశక్తి- దేవరాపల్లి

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్ళు గడిచినా భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసగించారని టిడిపి మాడుగుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిజి.కుమార్ విమర్శించారు. మండలంలోని కొత్తపెంట గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాలను ఆదివారం రాత్రి నిర్వహించారు. గడప గడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ నిరుద్యోగ భృతి ఇచ్చినట్లు తెలిపారు. జగన్ రెడ్డి రాగానే నిరుద్యోగ భృతిని తీసేశారన్నారు. నిత్యవసర సరుకులు భారీగా పెరగడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జగన్ పాలన అవినీతికి మారుపేరుగా మారిందన్నారు. రోడ్లు ఎక్కడ చూసినా అధ్వానంగా ఉన్నాయని, దీని వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీడికాడ మాజీ జెడ్‌పిటిసి సత్యవతి, టిడిపి నియోజవర్గ నాయకులు పైల ప్రసాదరావు, పోతల పాత్రునాయుడు, బర్ల నాయుడు, రెడ్డి మంగునాయుడు, కర్రి నాయుడు, గుల్లిపల్లి అర్జునరావు, చల్లా నానాజీ, వెంకన్న దొర, కార్యకర్తలు పాల్గొన్నారు.

29న మండల స్థాయి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈ నెల 29న గురువారం మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ దాసరి లక్ష్మణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.5వేలు చొప్పున ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పోటీలలో పాల్గొనే జట్లు రూ.300 ప్రవేశ రుసుము చెల్లించాలని తెలిపారు.

'కాపు రిజర్వేషన్లపై ఎందుకు నిలదీయరు?'

ప్రజాశక్తి-అనకాపల్లి : కాపుల రిజర్వేషన్ల అమలు చేయకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆ సామాజిక తరగతికి చెందిన మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు నిలదీయలేదని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రశ్నించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కాపులను మభ్యపెడుతోందని విమర్శించారు. చంద్రబాబు, లోకేష్‌ను విమర్శించడమే అభివృద్ధి అని మంత్రి అమర్నాథ్ భావిస్తున్నారని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే కాపుల రిజర్వేషన్లపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి హయాంలో కాపులకు ఇచ్చిన ఐదు శాతం రిజర్వేషన్లను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసి తీరని అన్యాయం చేసిందన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు కోట్ని బాలాజీ, నడిపల్లి బోసు బాబు, నరసింగరావు పాల్గొన్నారు.

కోడి పందేల శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-సబ్బవరం : జివిఎంసి 88వ వార్డు పరిధి అజనగిరి గ్రామ శివారులో కోడిపందేలు శిబిరంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. సిఐ పి.రంగనాథనం కథనం ప్రకారం... అజనగిరి గ్రామ శివారులో కోడిపందేలు ఆడుతున్నట్లు సమాచారంతో పోలీసులు సోమవారం దాడి చేశారు. జూదరుల నుంచి రెండు కోడి పుంజులు, రూ.4,130 నగదు స్వాధీనం చేసుకున్నారు. కోడిపందేలు ఆడుతున్న ఐదుగురు జూదర్లను అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- చోడవరం : మండలంలోని చీమలాపల్లి వద్ద ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీ కొని పాతవలస గ్రామానికి చెందిన జామి నారాయణరావు (36) దుర్మరణం చెందినట్లు స్థానిక సీఐ బి శ్రీనివాసరావు తెలిపారు. మృతుని సోదరుడు నాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

మంత్రులు, ఎమ్మెల్యేలతో వేసిన

అసైన్డ్ కమిటీని రద్దు చేయాలి

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న

ప్రజాశక్తి- దేవరాపల్లి

అసైన్డ్ భూములను రెగ్యులర్ చేయాలా? వద్దా? అని విచారించడానికి మంత్రి ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీని వెంటనే రద్దు చేయాలని ఎపి వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పేదలు, దళితులు, బలహీన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములకు రక్షణగా ఉన్న పిఓటి చట్టం 9/77ను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. స్వాతంత్ర్యం అనంతరం 1954 నుండి 2009 వరకు వామపక్షాలు, పలు సంఘాల పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో పేదలకు ప్రభుత్వాలు సుమారు 30 లక్షల ఎకరాలకు పైగా అసైన్డ్ చేశాయని తెలిపారు. అయితే పలుకుబడి కల్గినవారు, పెత్తందారులు, రాజకీయ నాయకులు పేదలను మభ్య పెట్టి అదిరించి, బెదిరించి, బలవంతంగా, పావలా పాతికో ఇచ్చి సుమారు 15 లక్షల ఎకరాల భూమిని లాక్కున్నట్లు కోనేరు రంగారావు భూ కమిటీ తేల్చిందని తెలిపారు. ఈ అన్యాక్రాంతమైన భూములను పేదలకు తిరిగి ఇస్తామని 2007లో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఆయన వారసుడిగా వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఆ హామీని నేరవేర్చక పోగా, పేదల భూములను సంపన్నులకు కట్టబెట్టడానికి అడ్డంగా ఉన్న 9/77 చట్టం పీక నొక్కే ఉద్దేశంతో ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారని విమర్శించారు. తక్షణమే అన్ని స్థాయిల్లో అసైన్డ్‌మెంట్ కమిటీలు పునరుద్ధరించి భూ పంపిణీ చేపట్టాలని, ఆక్రమణదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని, 2013 భూసేకరణ, పునరావాస చట్ట ప్రకారం రైతుల నుండి ప్రభుత్వం తీసుకుంటున్న భూములకు నాలుగు రెట్లు నష్టపరిహారం చెల్లించాలని, పునరావాసం నిమిత్తం వయోజనులకు, కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు చెల్లించాలని, అదనపు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని వెంకన్న డిమాండ్ చేశారు.

గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-అనకాపల్లి

సమస్యలు తెలుసుకుంటున్న పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పట్టణంలోని జివిఎంసి 82వ వార్డు పరిధి విజయరామరాజుపేట శ్రీరామనగర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సోమవారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల కరపత్రాలను ప్రజలకు ఇచ్చి వారి సమస్యలను, పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రూ.10 లక్షలతో బాల గణపతి ఆలయం రోడ్డు, రూ.23.50 లక్షలతో ఇన్‌కమ్ టాక్స్ వీధి రోడ్డు, రూ.25.85 లక్షలతో డ్రైనేజీలు, రూ.18 లక్షలతో గాంధీనగర్ పార్క్ ఆధునీకరణ, రూ.5 లక్షలతో సుందరీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి, కార్పొరేటర్ మందపాటి సునీత, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వైసిపి నాయకులు జానకి రామరాజు, డాక్టర్ రామ్మూర్తి, మళ్ల బుల్లిబాబు, పలక రవి, జాజుల రమేష్ పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని సబ్బవరం పంచాయతీ శివారు గొర్లివానిపాలెం బుడగ జంగాల కాలనీలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు నిర్వహించారు. గంగిరెడ్ల కాలనీ, బుడగ జంగాల కాలనీల్లో తాగునీటి కుళాయిలు కావాలని గ్రామస్తులు కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ సచివాలయాలకు కేటాయించిన నిధులతో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి, జెడ్‌పి వైస్ ఛైర్మన్ తుంపాల అప్పారావు, ఎంపిడిఓ రమేష్ నాయుడు, వైసిపి నాయకులు అజయ్ రాజ్, బోకం రామునాయుడు, గొర్లె అచ్చంనాయుడు, కోటాన రాము, సబ్బవరపు నారాయణ మూర్తి, వనం అచ్చం నాయుడు, కర్రి బాబు, యడ్ల అచ్చియ్యనాయుడు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : మండలంలోని పాటిపల్లి సచివాలయ పరిధి నారాయుడుపాలెం, చిన్నోడుపాలెం గ్రామాలలో సోమవారం స్థానిక శాసనసభ్యులు యువి రమణ మూర్తి రాజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పెంట కోట స్వామి సత్యనారాయణ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, స్థానిక సర్పంచ్ కరుకొండ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ ఇల్లా శిరీష, ఎండిఓ రవికుమార్, వైసిపి నాయకులు ఆడారి గణపతి అచ్చం నాయుడు, ఆడారి త్రిమూర్తులు, దొడ్డి కోటేశ్వరరావు, సూరిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం అందని

52 వేల కార్డుదారులకు భత్యం మంజూరు చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం అందని రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తక్షణమే భత్యం మంజూరు చేయాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు కాండ్రేగుల వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆహార భద్రత చట్టం సెక్షన్ 8 ప్రకారం భత్యం పొందే హక్కు కార్డుదారులకు ఉందన్నారు. అనకాపల్లి జిల్లాలో డిసెంబర్ నెలలో 51,990 మందికి బియ్యం అందలేదని, దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయానికి ట్విట్టర్ వేదికగా తెలియజేశామని తెలిపారు. నవంబర్ నెలలో బియ్యం పంపిణీలో అనకాపల్లి జిల్లా ఆరో స్థానంలో ఉండగా డిసెంబర్ నెలకు 16 స్థానానికి దిగజారిందని, దీనిని బట్టి జిల్లాలో పౌరసరఫరాల శాఖ పనితీరు ఏ విధంగా ఉందో తేట తెల్లం చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ విషయంపై రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, డైరెక్టర్, అనకాపల్లి జిల్లా కలెక్టర్లకు ఈ మెయిల్ ద్వారా, వాట్సాప్‌ల ద్వారా వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. బియ్యం అందని కార్డుదారులు భత్యం కోసం జాయింట్ కలెక్టరుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సాంబశివరావు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

నాటక రంగ దర్శకులు సాంబశివరావుకు నివాళి

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : నాటక రంగ దర్శకులు కీర్తిశేషులు సాంబశివరావు మాస్టారు ఏడవ సంస్మరణ సభ స్థానిక నందీశ్వర కళా ప్రాంగణం (తులసి కళావేదిక)లో ఆదివారం రాత్రి జరిగింది. ముందుగా సాంబశివరావు చిత్రపటానికి జెడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపిపి మళ్ల జయలక్ష్మి, గ్రామీణ యువజన మందిరం సాంస్కృతిక సంస్థ కన్వీనర్ సూరిశెట్టి రాము తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నటనలో సరికొత్త మెరుగులు దిద్ది, ఎందరో నటులను తీర్చిదిద్దిన సాంబశివరావు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. ఆయన దర్శకత్వంలో నటించిన నటులు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో అవలీలంగా ప్రదర్శనలు ఇచ్చి మునగపాక ఖ్యాతిని ఇనుమడింపజేశారని గుర్తు చేశారు. అనంతరం కరీంనగర్ చైతన్య కళాభారతి వారు ప్రదర్శించిన "గడ్డిపువ్వు" అనే నాటిక పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, నందీశ్వర నాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు టెక్కలి సూరప్పారావు, బొడ్డేడ రామరాజు, రంగస్థల దర్శకులు దాడి ముసలి నాయుడు, మళ్ల సంజీవరావు, కాండ్రేగుల జగ్గారావు, టెక్కలి వీర కొండలరావు, మళ్ల కృష్ణ, మళ్ల చిన్న జగ్గప్పారావు, సాంబశివరావు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని వాడ్రాపల్లి గ్రామ సచివాలయ పరిధిలో గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి సోమవారం రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు మాట్లాడుతూ ఇంకా గ్రామంలో అర్హత ఉండి రేషన్ కార్డులు అందనివారు ఎవరైనా ఉంటే స్థానిక వాలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు సీర రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అండర్-19 వాలీబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కొయ్యూరు

రాష్ట్ర స్థాయి అండర్ -19 బాల బాలికల వాలీబాల్ పోటీలు సోమవారం మండలంలోని శరభన్నపాలెం గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. క్రీడా పతాకాన్ని స్థానిక సర్పంచ్ కిముడు సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరకు ఎంపీ భర్త, నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ మాట్లాడుతూ ఎంపీ గొడ్డేటి మాధవి ప్రత్యేక చొరవతో, తమ ఫౌండేషన్ ఆర్థిక సహాయ సహకారాలతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలకు 13 జిల్లాలకు చెందిన క్రీడాకారులు హాజరయ్యారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో ఈ పోటీలు జరుగుతాయని, ఈ మూడు రోజులు క్రీడాకారులకు వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 13 జిల్లాలకు చెందిన పిఈటిలు, ఫౌండేషన్ డైరెక్టర్స్ దాడి శ్రీనివాసరావు, సురేష్ పట్నాయక్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా జెండాను ఆవిష్కరిస్తున్న శరభన్నపాలెం సర్పంచ్ సత్యనారాయణ

రాజయ్యపేట తీరంలో.. ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని రాజయ్యపేట సముద్రం తీరంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు స్థలం కేటాయింపునకు అనుమతులు ఇప్పించాలని కోరుతూ అనకాపల్లిలో ఎంపీ సత్యవతికి సోమవారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో జెడ్‌పిటిసి గోసల కాసులమ్మ, గ్రామ సర్పంచ్ తనయుడు పిక్కి కామేశ్వరరావు. మత్స్యకార నాయకులు పిక్కి కోదండరావు వినతిపత్రం అందజేశారు. ముందుగా రాజయ్యపేటలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మంజూరు చేయడానికి కృషి చేసినందుకు గాను ఎంపీ సత్యవతికి కృతజ్ఞతలు తెలిపారు.పాయకరావుపేట నియోజక వర్గంకు సంబంధించి సుమారు 30 వేల మంది మత్స్యకారులు సముద్రం పై ఆధారపడి చేపలు వేట చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఈ ప్రాంతంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మంజూరు చేసి ఇందుకు సంబంధించిన నిధులను కూడా మంజూరు చేసినట్లు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. రాజయ్యపేట సముద్రతీరంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణానికి తీర ప్రాంతంలో అనుకూలంగా ఉన్న సి ఆర్‌జెడ్, అటవీ శాఖకు చెందిన భూములు కలవని, ఆ స్థలంలో 4 ఎకరాల వరకు స్థలం కేటాయింపునకు అనుమతులు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఫిష్ లాండింగ్ సెంటర్ లేకపోవడంతో ఈ ప్రాంతానికి చెందిన మత్స్యకారులు వలసలు పోతున్నారని, రాజయ్యపేట తీరంలో ఏర్పాటు చేస్తే 30 వేల మంది మత్స్యకారులకు జీవనోపాధి కలిగించినట్లు అవుతుందన్నారు. సిఆర్‌జెడ్, అటవీ శాఖ స్థలంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ కలెక్టరేట్ స్పందనలో అధికారులకు కూడా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల శాఖ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, నాయకులు మణిరాజు, భార్గవ్, సురేష్ వర్మ, బుజ్జి, మత్స్యకార నాయకులు గంగరాజు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకు వినతి పత్రం ఇస్తున్న వీసం, జెడ్ పిటిసి, ,మత్స్యకారులు

అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

టైలరింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని వేంపాడులో బిసిటి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసిటి కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ కుర్ర శైలజ మాట్లాడుతూ, ఆరు నెలల పాటు మహిళలకు టైలరింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. టైలరింగ్‌తో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త దివ్యసుధ మాట్లాడుతూ, వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలు మెరుగైన జీవన విధానానికి చాలా అవసరమన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద నూకరత్నం, సీఈఓ గింజాల అప్పారావు, కోర్స్ ట్రైనర్ పార్వతీదేవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను సిఎంకు వివరిస్తాం

ప్రజాశక్తి-నర్సీపట్నంరూరల్:నర్సీపట్నంలో పర్యటిస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి నియోజక వర్గంలోని సమస్యలపై వినతిపత్రం అందజేస్తామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పేర్కొన్నారు. సోమవారం నర్సీపట్నం ఎన్జీఒ హోమ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాకవరపాలెం మండలంలో అన్‌రాక్ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కోర్టులో ఉన్న కేసును అన్‌రాక్ యాజమాన్యం ఉపసంహరించుకునేలా ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాతవరం నుంచి తాండవ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. నర్సీపట్నంలో ఐటీడీఏని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నర్సీపట్నం టౌన్ నాయకులు కొత్తకోట రాజశేఖర్, చిరంజీవి శ్రీను, లంక పాత్రుడు, మారిశెట్టి రాజా, చెట్టుపల్లి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కోటవురట్ల:కైలాసపట్నంలో సోమవారం ఆంజనేయస్వామి 11వ ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి, డివి యువసేన అధ్యక్షులు చామంతుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వంగవీటి రంగా వర్ధంతి

ప్రజాశక్తి-నర్సీపట్నంరూరల్:కాపు సంక్షేమ సేన టౌన్ అధ్యక్షులు, రాధా రంగా మిత్ర మండలి అధ్యక్షులు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక రామారావుపేటలో వంగవీటి రంగా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మీసాల సుబ్బన్న, మీసాల సత్యనారాయణ, కోనేటి రామకృష్ణ, అద్దేపల్లి గణేష్, ముత్యాల మోహన్, పర వాడ మోహన్, ముత్యాల సాయితేజ, కృష్ణారావు, కొత్తకోట శేఖర్, ఉగ్గిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి:కాపు నేత వంగవీటి మోహన రంగా వర్ధంతి వేడుకలను నక్కపల్లిలో సోమవారం కాపు నాయకులు ఘనంగా నిర్వహించారు. రంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు మీగడ సత్తిబాబు, కోసూరి శ్రీనివాస్, కర్రి నానాజీ, ముద్దా శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగా చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కాపు నేతలు

రాజకీయాలకతీతంగా పథకాలు

విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

ప్రజాశక్తి-రోలుగుంట:రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని శరభవరం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశ్వసనీయతే ప్రామాణికంగా వైయస్.జగన్ పాలన అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నారన్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన విద్యను అందించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇప్పటికీ చాలా మందికి విద్య అందుబాటులో లేని ప్రాంతాలు ఉన్నాయని, అక్షరాస్యతలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ బడులకు వచ్చే విద్యార్థులకు బెల్ట్, షూ, బుక్స్, బ్యాగ్, న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తూ ఆరోగ్యంగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్కూల్స్‌లో నాడు - నేడు ద్వారా అనేక మార్పులు తీసుకు వచ్చామని తెలిపారు. దీంతో, డ్రాపౌట్ల నివారణ తసాధ్యం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఎంపిడిఒ ప్రభాకరరావు, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

కల్వర్టులో చిక్కుకున్న వాహనం

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని కొంతలం గ్రామంలో భోగాపురం నుంచి శరభవరం మెయిన్ రోడ్డుకి ఆనుకొని ఉన్న కల్వర్ట్ మధ్యలో రంధ్రాన్ని పూర్చడక పోవడంతో ఆ మార్గం గుండా ప్రయాణించే వాహన దారులు ఇరుక్కుపోతున్నాయి.ఆదివారం రాత్రి బోలోరో వాహనం గుంతలో పడి ఇరుక్కుపోయింది. చాలా సేపటి వరకు గుంతలో ఉండిపోయింది. ఈ మార్గం గుండా పొలం పనులకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చేయాలని కోరారు.

కూరుకు పోయిన వాహనం

సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-గొలుగొండ:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన సంపదను కార్పొరేట్లకు అమ్మడం, అప్పులతో మనకే పంచడం చాలా విడ్డూరంగా ఉందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు ఆరోపించారు. మండల కేంద్రంలో సోమవారం సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మేకా భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు జి.రాధాకృష్ణ, అప్పల నాయుడు, ఎస్.వాసుదేవరావు, కె.దొరబాబు, ఎస్.సత్యనారాయణ పాల్గొన్నారు.

రావికమతం:'పోరాడి సాధించుకుందాం' అనే నినాదంతో కార్యకర్తలందరూ ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, డిసి హెచ్ క్రాంతి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శివలంక కొండలరావు పిలుపునిచ్చారు. మేడివాడ గ్రామంలో సిపిఐ ఆవిర్భావ దినోత్సవాలను ఆ పార్టీ మండల కార్యదర్శి జి. జోగిరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శాఖ కార్యదర్శి సేనపతి శ్రీను తో జెండా ఆవిష్కరించారు.

ప్రజాశక్తి-అనకాపల్లి : సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జోనల్ కార్యదర్శి వైఎన్ భద్రం ఆధ్వర్యంలో సోమవారం ఆ పార్టీ కార్యాలయం వద్ద జెండాను జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజాన దొర బాబు, కొడుకుల సన్యాసి రావు, కోన లక్ష్మణ, చెల్లూరి నాగరాజు, కోరిబిల్లి శంకర్రావు, ఆడారి పెద్ద అప్పారావు, శ్రీరామదాసు అబ్బులు, మాణిక్యాలరావు పాల్గొన్నారు.

చోడవరం : పాత బస్టాండ్, బాలయ్య కోనేరు వద్ద సిపిఐ జెండాలను బొబ్బిలి మణి, వదో వార్డ్ మెంబర్ నేమాల ధనలక్ష్మి, నాయకులు మహలక్ష్మి ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి అప్పలరాజు, ఆబోతు శ్రీనివాసరావు, నేమాల హరి, ఇస్సాకు నాగూరు, దొడ్డి జగదీష్, సోమధుల దేవి, పొట్నూరు మరిడయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న మత్స్యకారులు

అనర్హుల పేర్ల తొలగింపునకు వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని రాజయ్యపేటలో జగనన్న లే ఔట్‌లో ఇళ్ల పట్టాల జాబితాలో అనర్హుల పేర్లను తొలగించాలని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. వైసిపి నాయకులు శీరం నరసింహ మూర్తి ఆధ్వర్యంలో సోమవారం మత్స్యకార నాయకులు ఎరిపిల్లి నగేష్ తదితరులు తహసీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రికు వినత పత్రం అందజేశారు. రాజయ్యపేటలో ఇళ్ల పట్టాలు పొందిన పలువురు లబ్ధిదారులకు పూరిలో ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేసినట్లు ఆన్లైన్‌లో చూపబడుతున్నాయని ఫిర్యాదు చేశారు. లబ్ధిదారులకు ఒకచోట మాత్రమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. రెండు చోట్లలోనూ స్థలాలు కేటాయిస్తే ఒకచోట పట్టాలు రద్దు చేయాలని కోరారు. అనర్హులు ఉంటే స్థలాలు రద్దు చేస్తామని తహసీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సురకాసుల గోవిందు, మత్స్యకారులు పాల్గొన్నారు.

కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నేతలు

కాలువలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మాడుగుల:మండల కేంద్రంలో కాలువల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు ఆదేశాల మేరకు దేవి ఆలయం వద్ద నుండి మోదమాంబ కాలనీ మీదుగా సాగరం రహదారి సగం వరకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెదబాబు, సర్పంచ్ ఎడ్ల కళావతి, వైస్ సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి పుప్పాల అప్పలరాజు, ఎంపిటిసి విజయలక్ష్మి, పెరుమాళ్ల వెంకటరావు, బొమ్మిసెట్టి శ్రీనివాసరావు, ఎడ్ల హేమంత్, జవ్వాది వరహాలు, జగన్, కుక్కరా శ్రీదర్, గొరిపట్టపు జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యలో విప్లవాత్మక మార్పులు

ఎమ్మెల్యేలు ధర్మశ్రీ, బాబూరావు

ప్రజాశక్తి -రావికమతం:మారుతున్న రోజులు కనుగుణంగా సిఎం జగన్ విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు మండలంలో ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం మండల విద్యాశాఖ ఏర్పాటు చేసిన జగనన్న సాంకేతిక చేయూత కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, 16 వేలు విలువచేసే ట్యాబును బైజుస్ కంపెనీ తో ఒప్పందం కుదుర్చుకొని ఒక్కొక్క ట్యాబ్ ని 13 వేలకు తీసుకొని విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. అక్షరాస్యతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుండాలన్న లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఆయన తెలిపారు. రావికమతం మండలంలో చదువుతున్న 773 మంది ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబులు అదేవిధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గుణాత్మకమైన విద్యను అందించే దిశగా పని చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, సాంకేతిక చేయూత, జగన్ విద్యా వసతి, విద్యా దీవెన వంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, కోలా వైసిపి నాయకులు కోల గురువులు, ఎంపిడిఓ వెంకన్నబాబు, ఎంఈఓ విజయలక్ష్మి, సర్పంచులు, ఎంపిటిసిలు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్లు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం:డిజిటల్ విద్యతో అత్యున్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆకాంక్షించారు. కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సులభమైన పద్ధతుల్లో సాధారణ విద్యార్థులకు కూడా అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించవచ్చన్నారు. ట్యాబ్లను సక్రమంగా వినియోగించుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మూర్తి, ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమరావు, నాయకులు చేకూరి రామురాజు, మాతా గుర్నాధరావు, చంటి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ధర్మశ్రీ

ఏరియా ఆసుపత్రి వ్యర్థాలపై కౌన్సిలర్ పద్మావతి ఫిర్యాదు

ప్రజాశక్తి -నర్సీపట్నం రూరల్: నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వ్యర్థాలతో చుట్టుపక్కల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టిని కలిసి ఏరియా ఆసుపత్రి నుంచి వస్తున్న వ్యర్థాలు, ఇబ్బందులను వివరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏరియా ఆసుపత్రిలోని సెప్టిక్ ట్యాంక్, పోస్టుమార్టమ్ నుంచి వచ్చే వ్యర్థాలన్నీ 26వ వార్డులోని వీధుల్లోకి వస్తున్నాయన్నారు. దీనిపై ఇప్పటికే ఆసుపత్రి సూపరింటెండెంకు నాలుగు సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గోడ, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి సంబంధించి మున్సిపాలిటీ నుంచి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చినా నిధులు మంజూరు చేయలేదన్నారు. కొత్తగా మార్చురీ గదుల నిర్మాణం చేపడుతున్నారని, పక్కనే నివసిస్తున్న నివాసులకు ఇబ్బందికరంగా ఉంటుందని ఆమె తెలిపారు.

సర్వేను ప్రారంభిస్తున్న సర్పంచ్ గణేష్

గుడ్డిపలో భూ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-రావికమతం:గుడ్డిప గ్రామంలో జగనన్న సమగ్ర భూ సర్వేను సోమవారం సర్పంచ్ గుమ్మాల గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సమగ్ర భూ సర్వేను రెవిన్యూ యంత్రాంగం పక్కాగా నిర్వహిం చాలన్నారు. గుడ్డిప రెవిన్యూలో సుమారు నాలుగువేల ఎకరాల భూమిని సర్వే చేయాల్సి ఉందని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులందరికీ మేలు జరిగే విధంగా పని చేయాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్క రైతుకు భూమి రికార్డు పక్కాగా తయారు చేసి పాస్ పుస్తకాలను అందించాలన్నారు.

సిఎం జగన్ పర్యటన వాయిదా

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ఈనెల 28న బుధవారం ముఖ్యమంత్రి జగన్ పర్యటన వాయిదా పడినట్లు స్థానిక ఎమ్మెల్యే ఉమాశంకర్ తెలిపారు. నర్సీపట్నం నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ఈనెల 28న షెడ్యూల్ ఖరారు కాగా ముఖ్యమంత్రికి ఢిల్లీ పర్యటన ఉండటంతో బుధవారం నుంచి ఈనెల 29వ తేదీకి వాయిదా వేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు

గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం

ప్రజాశక్తి-కోటవురట్ల:గ్రామ కన్వీనర్లు, సారథుల నియామకంతో గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కోరారు. సోమవారం ఆయన మండల పరిషత్ ఆవరణలో వార్డు, గ్రామ వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఆదేశాల మేరకు గ్రామ కన్వీనర్లు, సారథులను ఆయన ప్రకటించారు. ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పని చేసి సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి అందరికీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చింతలపూడి వెంకట రామయ్య, జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి, దత్తుడు రాజు, వైసిపి ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీస్

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : జివిఎంసిలో పనిచేస్తున్న పారిశుధ్య, యుజిడి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన కమిషనర్ రాజాబాబుకు సమ్మె నోటీసులు అందజేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, అధ్యక్షులు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరికిటి రాజు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎవి.ప్రసాదరావు నాయకత్వంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ, కౌన్సిల్ తీర్మానం ప్రకారం 60 సంవత్సరాలు దాటిన, అనారోగ్యంతో విధులకు రాలేకపోయిన వారి పిల్లలకు అవకాశం కల్పించాలన్నారు. కొత్తగా 482 మందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పారిశుధ్య కార్మికులుగా నియమించేందుకు కలెక్టర్ ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేయాలని, ఈ సరికే స్క్రీనింగ్ చేసిన వారిని తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పారిశుధ్య, యుజిడి కార్మికులకు సేఫ్టీ పరికరాలు, రైన్ కోట్, మాస్కులు, గ్లౌజులు, సబ్బులు, నూనె, తాగు నీరు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ మూడేళ్లుగా ఇవ్వటం లేదన్నారు. అనారోగ్యంతో మరణించిన కార్మిక కుటుంబాలకు పరిహారం చెల్లించలేదని తెలిపారు. ఇఎస్ఐ చెల్లించనందున సరైన వైద్యాన్ని కార్మికుల పొందలేకపోతున్నారని చెప్పారు. మృతిచెందిన, 60 ఏళ్లు దాటిన, అనారోగ్యంతో ఉన్నవారికి రిటైర్మెంట్ బెనిఫిట్ అందటం లేదని, గ్రాట్యుటీ ఇవ్వటం లేదని తెలిపారు. నీటి సరఫరాలో టర్న్ కాక్, వాటర్ ఆపరేటర్, ఎలక్ట్రికల్ హెల్పర్, ఫిట్టర్ హెల్పర్, స్కిల్డ్ పనులు చేస్తున్న వారికి సెమీ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఆప్కాస్‌లో చేరితే రూ.15 వేలు జీతం ఇస్తున్నారని చెప్పారు. వారికి రూ.18500 జీతం చెల్లించాలని కోరారు. క్లాప్ వాహనాల డ్రైవర్లకు రూ.18,500 చెల్లించాల్సి ఉన్నా ప్రస్తుతం రూ. 11,600 మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. వీటితోపాటు మరికొన్ని డిమాండ్లను పరిష్కరించాలని, లేకుంటే నిరవధిక సమ్మెకు వెళ్లడం తథ్యమని స్పష్టంచేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో యూనియన్ నాయకులు గొలగాని అప్పారావు, ఇ.ఆదినారాయణ, బి.రత్నం, జె.నాయుడు, అనీల్, రాజు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న వెంకటరెడ్డి, తదితరులు

ఇళ్ల స్థలాల కేటాయింపునకు వినతి

ప్రజాశక్తి-మాకవరపాలెం: జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకుందామంటే స్థలాలు చూపించలేదని. పెట్ల దేవుడమ్మ, జోగులమ్మ, రామలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్పందనలో తహసిల్దార్ ప్రసాద్ రావుకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ, తాడపాల గ్రామంలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలకు గాను పది మంది లబ్ధిదారులను ఎంపిక చేసిందన్నారు. ప్రభుత్వం స్థలం ఇచ్చి పట్టాలు మంజూరు చేసిందన్నారు. అధికారులు చూపించిన ఇంటి స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడ దామంటే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆ స్థలంలో నిర్మాణాలు జరగకుండా అడ్డుకుంటున్నాడన్నారు. ఆ వ్యక్తిపై నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు. దీనిపై 20 నెలలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నామన్నారు. స్థలం ఆక్రమణ చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకొని నిర్మాణాలకు అడ్డంకులు లేకుండా చూడాలని జగనన్న గృహ లబ్ధిదారులు కోరారు.

పట్టాలు చూపుతున్న లబ్ధిదారులు



కోలగట్ల వీరభద్రస్వామి దంపతులను సన్మానిస్తున్న ఆర్య, వైశ్యులు

కోలగట్లకు ఆర్య,వైశ్యుల సన్మానం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని ఆర్య వైశ్య మహా సభ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రి 201 ఎ వారి ఆధ్వర్యాన వుడా చిల్డ్రన్ ఎరినాలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ, వీరభద్ర స్వామి స్వయంకృషితో రాజకీయాలలోఉన్నత స్థానాలకు చేరుకున్నారని కొనియాడారు. మరికొందరు వక్తలు మాట్లాడుతూ కోలగట్ల వీరభద్ర స్వామి ఆర్యవైశ్యుల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. మచ్చలేని నాయకుడని, 30 ఏళ్లుగా విజయనగరం రాజకీయాలలో నిస్వార్థ సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పైడా కృష్ణప్రసాద్, శోభన్ ప్రకాష్, కంకటాల మల్లిక్, గ్రంధి మల్లిక, ఆర్య వైశ్య మహాసభ నాయకులు పాల్గొన్నారు.